**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేదీ.15.06-2018.**

# <u>రోడ్డు ప్రమాదం కేసులో నిందితునకు జరిమాన</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్‌లో 2018వ సంవత్సరంలో **నమోదైన క్రైం.నెం. 306/2018 సెక్షన్ 279 ఐ.పి.సి** కేసులో నిందితుడైన జార్కండ్ రాష్ట్రానికి చెందిన అనూజ్ కుమార్ యాదవ్(21)కు ఈ రోజు అనగా ది.15.06.2018న 5వ స్పెషల్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం ఒప్పుకున్నందున నిందితునకు రూ.550 జరిమానా విధించడం జరిగింది.

విచారణలో...ది.02.06.2018వ తేది హైదరాబాద్ నుండి గుడ్లవల్లేరు తనకు ఉన్నటు వంటి టి.ఎస్09ఇజి0962 నెంబరు గల కారులో వెళ్ళుచుండగా మార్గం మధ్యలో అనగా ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ పరిధి కేతన కోండ సెంటర్‌కు వచ్చు సరికి కుడివైపు నుండి ఎపి16టిఇ7487 నెంబరు గల టిప్పర్ లారి ఉదయం 10.30 గంటలకు తన కారు వెనుక బ్యాక్ టైర్ వద్ద అతివేగంగా, నిర్లక్ష్యంగా, హారను కొట్టకుండా గుద్దగా తన కారు డ్యామేజ్ అయ్యినట్లు పూర్ణ విజయచందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తుచేసినారు.

దర్యాప్తులో భాగంగా నిందితుడైన జార్కండ్ రాష్ట్రానికి చెందిన అనూజ్ కుమార్ యాదవ్(21) నేరం చేసి నట్లు కోర్టులో ఒప్పుకున్నందున 5వ స్పెషల్ మెజిస్ట్రేట్ శ్రీ జయబాబు గారు, ఈ రోజు అనగా ది.15.06.2018న నిందితునకు రూ.550 జరిమాన విధించడం జరిగింది.

---xx---